batukammanews.com
TEL/2019/78873
# బతుకమ్మ
తాజా వార్తల సద్దిమూట
26 అక్టోబర్ 2026
సోమవారం

## వాటర్ బోర్డు జాయింట్ డైరెక్టర్ కారులో రూ.2.40 లక్షలు

### ఏసీబీ తనిఖీలలో దొరికిన నగదుపై పొంతనలేని సమాధానాలు

వాటర్ బోర్డుకు చెందిన ఓ ఉన్నతాధికారి కార్యాలయం నుంచి అక్రమంగా వసూలు చేసిన నగదుతో ఇంటికి వెళ్తున్నారంటూ గుర్తుతెలియని వ్యక్తి ఎసిబీకి విశ్వసనీయ సమాచారం అందించారు. ఏసీబీ సిటీ రేంజ్-2 అధికారులు శనివారం రాత్రి హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ రోడ్డులో మెట్రో రెసిడెన్సీ అపార్ట్‌మెంట్స్ ఎదురుగా కారును అధికారులు అడ్డుకున్నారు.

2

– హైదరాబాద్, బతుకమ్మ




2 లో

## సన్నవడ్లు తీసుకొని...
# దొడ్డు బియ్యం అంటగట్టారు...

- సీఎంఆర్ సప్లయ్‌లో 16 రైసుమిల్లులపై కేసులు
- ప్రభుత్వానికి 242 కోట్ల నష్టాన్ని మిగిల్చిన మిల్లర్లు
- రాష్ట్రంలో 14 మంది మిల్లర్లను అరెస్టు చేసిన సిఐడి



రైసుమిల్లర్లు ఇప్పటి వరకు సీఎంఆర్ ను ఎఫ్ సిఐకి అప్పగించకుండా ఎగవేత అనే ధోరణిని అవలంభిస్తున్న విషయం తెల్సిందే. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు దాదాపు 3500 కోట్ల మేర అప్పుగా తీసుకుని ఎఫ్ సిఐకి అప్పగించాల్సిన సీఎంఆర్ బకాయిలు మిల్లర్ల వద్ద పెండింగ్ లో ఉన్న విషయం తెల్సిందే. విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ తనిఖీలు చేసినా బియ్యం గింజలు దొరకక వారిపై క్రిమినల్ కేసులు, రెవెన్యూ రికవరి యాక్టు పెట్టిన విషయం తెల్సిందే. తాజాగా మిల్లర్లు ఎఫ్ సిఐకి సరఫరా చేయాల్సిన సన్నబియ్యం స్థానంలో దొడ్డుబియ్యంను పాలిష్ చేసి అప్పగించిన వ్యవహారంను సిఐడి రట్టు చేసింది. విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ తనిఖీల రిపోర్టుల ఆధారంగా ల్యాబ్ లు ఇచ్చిన సమాచారం మేరకు రాష్ట్రంలో 16 రైసుమిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. రెండు రోజుల వ్యవధిలోని 14 మంది మిల్లర్లను అరెస్టు చేశారు. ఆదివారం తెల్లవారుజామున నుంచి నిజామాబాద్, కరీంనగర్, ములుగు జిల్లాలకు చెందిన రైసుమిల్లర్లను అరెస్టు చేయడం కలకలం రేపింది.ఖరీఫ్ సీజన్ కు సంబంధించి పౌర సరఫరాల శాఖ కేటాయించిన ధాన్యంను మరఆడించి సీఎంఆర్ గా ఎఫ్ సిఐకి అప్పజెప్పాల్సిన బియ్యంను మిల్లర్లు మార్చివేశారు. 2025-26 ఖరీఫ్ సీజన్ లో ప్రభుత్వం ఇచ్చిన సన్నవడ్లను తీసుకుని ఎఫ్ సిఐకి దొడ్డురకం బియ్యాన్ని అంటగట్టినట్లు పౌర సరఫరాల సంస్థ జనరల్ మేనేజర్ ఈ నెల 24న ఫిర్యాదు చేయడంతో సిఐడి విచారణ చేపట్టింది.

– హైదరాబాద్, బతుకమ్మ



2 లో

## ధర్మపురి బస్ స్టేషన్
# ఆధునీకరణకు శ్రీకారం

### రూ.2.57 కోట్లతో అభివృద్ధి పనులకు మంత్రులు పొన్నం, అడ్లూరి శంకుస్థాపన

జగిత్యాల జిల్లా ధర్మపురి బస్ స్టేషన్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.2.57 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన చేశారు. బస్ స్టేషన్‌ను ఆధునిక హంగులతో అభివృద్ధి చేసేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా రెండు ప్లాట్‌ఫారాల విస్తరణ, గ్రానైట్ ఫ్లోరింగ్, ఏసీపీ క్లాడింగ్, సీసీ పేవ్‌మెంట్ నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే ప్రయాణికుల అవసరాల కోసం కొత్త టాయిలెట్ బ్లాక్, సెప్టిక్ ట్యాంక్ నిర్మించనున్నారు.

– జగిత్యాల, బతుకమ్మ

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో
# సైకిల్ బైక్ ర్యాలీ

### ర్యాలీ ప్రారంభించిన అదనపు పోలీస్ కమిషనర్ శుభం ప్రకాష్




2 లో

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరిశీచుకొని తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నగరంలో సైకిల్, బైక్ ర్యాలీ నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు అదనపు డిసిపి (అడ్మిన్) శు భం ప్రకాష్ ఆధ్వర్యంలో సైకిల్ / బైక్ ర్యాలీ ఆదివారం ఉదయం 8 గంటలకు పూలాంగ్ చౌరస్తా నుండి అదనపు పోలీస్ కమిషనర్ శుభం ప్రకాష్ జండాఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ పూలాంగ్ చౌరస్తా నుండి ప్రగతి హాస్పిటల్, ఎల్ఐసి చౌరస్తా, కోర్టు చౌరస్తా, ఎన్టీఆర్ చౌరస్తా , పోలీస్ హెడ్ క్వార్టర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎందరో పోలీస్ సిబ్బంది అంతర్గత భద్రత కాపాడటానికి నక్సలైట్లు , మతపరమైన విభజన శక్తులు , ఇతర సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ నేరాల అరికట్టడం , మాదక ద్రవ్యాల అణచివేయడానికి , మహిళ భద్రతకు , తమ ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు. వీరి త్యాగాల వల్లనే ఈ రోజు దేశం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా నిజామాబాద్ కమిషనరేటు లో ప్రజల కోసం ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు ఈ నేల చెరగని ముద్ర వేసిందని అన్నారు.జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాలని , ఎక్కడ ఎలాంటి సంఘటన చోటు చేసుకున్న , వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

– నిజామాబాద్ క్రైం, బతుకమ్మ

## బాన్సువాడ టీఆర్ఎస్ ఇన్‌చార్జిగా
# షేక్ మతిన్ నియామకం



2 లో

టిఆర్ఎస్ పార్టీ బాన్సువాడ నియోజ కవర్గ ఇంచార్జ్ గా షేక్ మతిన్ రాకతో యువకులు, బాన్సువాడ నియోజక వర్గ ప్రజల్లో నయా జోష్ పెరిగిం దని నియోజకవర్గ ప్రజలు, యువ కులు అంటున్నారు. రుద్రూర్ మండలం రాయకూర్ క్యాంప్ గ్రామానికి చెందిన షేక్ మతీన్ కు టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) పార్టీలో కీలక పదవి దక్కింది. బాన్సువాడ నియోజక వర్గ ఇంచా ర్జిగా ఆయనను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించినట్లు షేక్ మతీన్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్య

– రుద్రూర్, బతుకమ్మ

మిగితా..2 లో

# సన్నవడ్లు తీసుకుని...దొడ్డు బియ్యం అంటగట్టారు

రాష్ట్రంలో 16 రైసుమిల్లులు దాదాపు 3,385 మెట్రిక్ టన్నుల సన్నబియ్యానికి గాను దొడ్డుబియ్యం(పాలిష్ డ్, రీసైక్లింగ్) ను భారత ఆహార సంస్థకు అప్పజెప్పినట్లు గుర్తించడంతో ఎన్ ఫోర్స్ మెంట్, టాస్క్ ఫోర్స్ టీంలు తనిఖీలు నిర్వహించి వాటిని ల్యాబ్ లలో పరీక్షించగా అవి సన్నరకం బియ్యం కాదని రిపోర్టు ఇవ్వడంతో సిఐడి కేసులు నమోదు చేసింది. 2025-26 ఖరీఫ్ సీజన్ లో తెలంగాణ ప్రభుత్వం 59.60 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎఫ్ సిఐకి అందించే ఉద్దేశ్యంతో పౌర సరఫరాల శాఖ ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో 71.86 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించింది. లక్ష్యాన్ని మించి ధాన్యం సేకరణ జరుగడంతో సీఎంఆర్ కోసం రాష్ట్రంలో పలు రైసుమిల్లులకు సన్నరకం వడ్లను కేటాయించారు. 45,414.833 మెట్రిక్ టన్నుల ధాన్యంను మిల్లర్ల నుంచి సేకరించి ఎఫ్ సిఐకి అప్పగించేందుకు నిర్ణయించారు. అయితే ధాన్యంను స్వీకరించిన మిల్లర్లు ఎఫ్ సిఐకి సన్నబియ్యం స్థానంలో దొడ్డురకం బియ్యంను అప్పగించారు. దాని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి 242 కోట్ల మేర ఆర్థిక నష్టం సంభవించినట్లు గుర్తించి బియ్యంను ఎఫ్ సిఐకి అప్పగించడాన్ని నిలిపివేశారు. నిజామాబాద్, కరీంనగర్, ములుగు జిల్లాలకు చెందిన 16 రైసుమిల్లులకు సన్నరకం వడ్లను ఖరీఫ్ సీజన్ లో కేటాయించారు. అయితే దానికి బదులుగా దొడ్డురకం బియ్యాన్ని సరఫరా చేయడం వల్ల ప్రభుత్వం ఇచ్చిన బోనస్ రూపంలో మరో రూ.1.69 కోట్ల నష్టం వాటిల్లింది. పౌర సరఫరాల శాఖ జనరల్ మేనేజర్ (ఈ ప్రొక్యూర్ మెంట్) ఫిర్యాదు మేరకు సిఐడి మూడు క్రిమినల్ కేసులను నమోదు చేసింది. పౌర సరఫరాల శాఖతో చేసుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించి సీఎంఆర్ నియమనిబంధనలకు విరుద్ధంగా, నమ్మక ద్రోహం అక్రమ లాభం కోసం, ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించే దురుద్దేశ్యంతో 16 రైసుమిల్లులు వ్యవహరించాయని కేసులు నమోదు చేశారు. సివిల్ సప్లయ్ శాఖ సరఫరా చేసిన వడ్లను దారి మళ్లించి, బహిరంగ మార్కెట్లో అమ్ముకోవడం, మోసం చేసే విధంగా సన్నబియ్యం పేరిట పాలిష్ డ్ బియ్యం సరఫరా చేసినట్లు గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేశారు. నిజామాబాద్ జిల్లాలో తొలిసారి సిఐడి మిల్లర్ల పై దాడులు నిర్వహించింది. అదివారం తెల్లవారు జామున నిజామాబాద్ జిల్లా కేంద్రంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాలలో మిల్లులు నిర్వహిస్తున్న నలుగురు మిల్లర్లను అరెస్ట్ చేశారు. ఇద్దరు మిల్లర్లు పరారీ అయినట్లు సిఐడి డిఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. సిఐడి డిఎస్పీ, ఇద్దరు సిఐలు, ఇద్దరు ఎస్ఐల టీంకు తోడుగా లోకల్ పోలీసుల అండతో దాడులు జరిగాయి. నిజామాబాద్ జిల్లాలో కోట్ల రూపాయల సిఎంఆర్ ఎగవేత వేసిన వారిలో ప్రముఖ మిల్లర్లపై నజర్ వేసింది. అందులో భాగంగా పద్మవతి ఆగ్రో ఇండస్ట్రీస్ కు చెందిన లాబిశెట్టి గంగాప్రసాద్, వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ యాజమానీ పోట్ల అంజయ్య, శ్రీవాణి ట్రెడింగ్ ఆగ్రో ఇండస్ట్రీస్ అదినేత బోందుగుల దేవేందర్, మాస్టర్ బిహెచ్ యుడిఐ ఆగ్రో ఫుడ్స్ ఇండస్ట్రీస్ కు చెందిన లాబిశెట్టి శ్రీకాంత్ లను తెల్లవారు జామున వారి ఇండ్లలోనే అరెస్టు చేశారు. మరో ఇద్దరు మిల్లర్లు పరారీలో ఉన్నారని సిఐడి అధికారులు తెలిపారు. పరారీలో ఉన్నవారి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. మిల్లర్లను ఉదయం వెళ అరెస్టు చేయడం మిల్లర్లలో అలజడి చెలరెగింది. చాలమంది మిల్లర్లు అరెస్ట్ చేసింది ఎవ్వరో తెలియక లోకల్ పోలిస్ స్టేషన్ లకు పరుగులు తీశారు. కాని వచ్చింది సిఐడి అధికారులను తెలిసి తోకముడిచారు.

# వాటర్ బోర్డు జాయింట్ డైరెక్టర్ కారులో రూ.2.40 లక్షలు

ఆ కారు హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు జాయింట్ డైరెక్టర్ ఏ. శ్రీనివాస్‌కు చెందినదిగా గుర్తించారు. కారులో రూ.2.40 లక్షల లెక్కల్లో చూపని నగదును అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గుర్తించారు. ఆ నగదు ఎక్కడి నుంచి వచ్చింది, తన వద్ద ఎందుకు ఉందనే ప్రశ్నలకు ఆయన


Press Note No: 161 Dt: 25-10-2026

SEIZURE OF UNACCOUNTED CASH FROM THE POSSESSION OF THE JOINT DIRECTOR, HYDERABAD METROPOLITAN WATER SUPPLY AND SEWARAGE BOARD ( HMWS&SB), KHAIRATABAD, HYDERABAD.

On receipt of information through an anonymous call that a higher official of the HMWS&SB, Khairatabad, Hyderabad, was carrying cash allegedly collected illegally from his office and proceeding towards his residence, the ACB City Range II team kept surveillance.

On 24-10-2026, at about 7.00 PM, the Maruti Swift Car bearing No. TS08 GQ 3699 was intercepted at opposite Metro Residency Apartments, Raj Bhavan Road, Hyderabad. It was ascertained that the said vehicle belongs to Sri A. Srinivas, Joint Director, HMWS&SB, Khairatabad, Hyderabad.

During the surprise check conducted by the ACB officials, an amount of Rs. 2,40,000/- (Rupees Two Lakhs Forty Thousand only) of unaccounted cash was found in the possession of Sri A. Srinivas, in the said car. On enquiry regarding the possession of such cash while returning from office, he failed to provide a satisfactory explanation and gave inconsistent versions.

In view of the above, the said unaccounted cash was seized under a panchanama for verification of the corruption angle, for taking further necessary action and for intimating the Income Tax Department.

CALL PHONE NUMBER 1064 (TOLL FREE NUMBER)

In case of a demand for a bribe by any Public Servant, the public is requested to contact the ACB Toll Free Number, i.e., 1064, to take action as per Law. ACB Telangana can also be contacted through social media platforms WhatsApp (9440446106), Facebook (Telangana ACB), and X (X/formerly twitter @Telangana ACB). The QR Code of ACB is also displayed in all Government Offices and prominent public places to contact ACB, Telangana. The name and details of the victim/complainant will be kept secret.

P.R.O.
Anti-corruption Bureau,
T.G., Hyderabad.

సంతృప్తికరమైన వివరణ ఇవ్వలేదని, పొంతనలేని సమాధానాలు చెప్పారని ఏసీబీ అధికారులు తెలిపారు.దీంతో లెక్కల్లో చూపని నగదును పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకున్న అధికారులు, అవినీతి కోణంలో తదుపరి విచారణ చేపట్టేందుకు, అవసరమైన చర్యలు తీసుకునేందుకు చర్యలు ప్రారంభించారు. ఆదాయపు పన్ను శాఖకు కూడా సమాచారం అందించనున్నట్లు వెల్లడించారు.

## బాన్సువాడ టీఆర్ఎస్ ఇన్‌చార్జిగా షేక్ మతిన్ నియామకం

తను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు, పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని, కార్యకర్తలను, ప్రజలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ బైక్ ర్యాలీ



ఈ మేరకు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల భాగంగా పోలీసు కుటుంబాలను పరామర్శించినట్లు తెలిపారు. మన పోలీసులు ఒకటే కుటుంబం వారు వేసుకున్న యూనిఫాం అందరికీ గర్వకారణమని వారి త్యాగాల వల్ల నేడు మనం గర్వంగా బతుకుతున్నామని కొనియాడారు. ఈ దేశం కోసం న్యాయం కోసం , ఎప్పటికీ తలవంచకుండా పక్షపాతం లేకుండా , సేవా చేయడానికి మన హృదయలతో ప్రమాణం చేద్దామని పేర్కొన్నారు.ఈ కార్యాక్రమంలో సి.ఐలు, రిజర్వు ఇన్స్ పెక్టర్లు, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, ఆర్మ్డ్ రిజర్వు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి బస్ స్టేషన్ ఆధునీకరణకు శ్రీకారం

బస్ స్టేషన్ పైకప్పు మరమ్మతులు, వర్షపు నీటి పారుదల వ్యవస్థ మెరుగుదల, విద్యుదీకరణ, బోర్‌వెల్ ఏర్పాటు, ల్యాండ్‌స్కేపింగ్ తదితర పనులు కూడా చేపట్టనున్నారు.ఈ అభివృద్ధి పనులు పూర్తయితే ధర్మపురి బస్ స్టేషన్‌లో ప్రయాణికులకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. బస్ స్టేషన్‌ను ఆధునికంగా తీర్చిదిద్ది ప్రయాణికులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే ఈ పనుల ప్రధాన లక్ష్యమన్నారు.

**ధర్మపురిలో మంత్రుల ప్రత్యేక పూజలు**

ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద రాష్ట్రానికి అదనంగా 2,200కి పైగా ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో రూ. 3.22 కోట్ల అంచనా వ్యయంతో ఆధునిక బస్ టెర్మినల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

# సేవా దృక్పథంతో మెలగాలి

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకు వెళ్లాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. ధన్పాల్ లక్ష్మీబాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కిసాన్ ఫ్యాషన్ మాల్ లో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్, ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంతమేర సేవా కార్యక్రమాలకు ఖర్చు చేయాలన్నారు. పేదలను ఆదుకొని అండగా నిలవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. యువత వారాంతంలో హంగు ఆర్భాటాలకు పోకుండా తోచిన విధంగా సేవ చేయాలని పిలుపునిచ్చారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో పేరు ప్రతిష్టల తో పాటు నలుగురికి సాయం చేశామన్న తృప్తి కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ధన్ పాల్ ప్రణయ్ కుమార్,డాక్టర్ వినయ్ కుమార్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో డిటిఎఫ్‌కు ప్రభుత్వ అనుమతి

ఇందూర్, బతుకమ్మ : ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్ల సమస్యలు పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వము అధికారులతో ఉద్యోగ సంఘ నాయకులతో చర్చలు జరుపుటకు, సమస్యలు పరిష్కరించుటకు ఏర్పాటు చేయబడిన సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో సభ్యత్వాన్ని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వము జి ఓ. ఆర్ టి. నెం 1487 తేదీ 13.10.2026 ద్వారా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్)కు అనుమతి ఉత్తర్వులు జారీ చేసిందని డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శాంతన్ తెలిపారు. దశాబ్దాలుగా కామన్ స్కూల్ విధానం



అమలుకు ఉద్యమిస్తూ లౌకిక, ప్రజా స్వామిక, సామ్యవాద విలువలు పాటి స్తూ, వృత్తి నిబద్ధత, సామాజిక బాధ్య త, నిజాయితీతో ఉపాధ్యాయ, విద్యా రంగా సమస్యల పరిష్కారంలో ప్రజా స్వామ్య పద్ధతులలో కృషి చేస్తున్న డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ కు సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో సభ్యత్వాన్ని కల్పిస్తూ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి కి వివిధ స్థాయిలలో కృషి చేసిన మంత్రులు ఉన్నతాధికా రులకు డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామన్నారు.

## వాహన ఉద్గారాలపై నియంత్రణ ఎందుకు.. ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది..?

వెబ్ డెస్క్, బతుకమ్మ;వాహనాల నుంచి వెలువడే కాలుష్యం మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. వాహనాలకు కాలుష్య నియంత్రణ ధ్రువపత్రం (పీయూసీసీ) తప్పనిసరి చేస్తూ అమలు చేస్తున్న పీయూసీసీ లేకపోతే ఇంధనం లేదు అనే నిబంధనతో వాహన ఉద్గారాల అంశం మరోసారి ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ధ్రువపత్రం వాహనాలు నిర్దేశించిన కాలుష్య ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో నిర్ధారించడానికి ఉపయోగపడుతుంది. పట్టణ ప్రాంతాల్లో వాహనాల పొగ వాయు కాలుష్యానికి ప్రధాన కారణాల్లో ఒకటి. ఇందులోని హానికర వాయువులు, సూక్ష్మ కణాలు ఊపిరితిత్తులు, గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. కలుషిత గాలిని నిరంతరం పీల్చడం వల్ల శ్వాసవ్యవస్థలో చికాకు, వాపు ఏర్పడతాయని వైద్యులు చెబుతున్నారు. దీనివల్ల ఆస్తమా, దీర్ఘకాలిక బ్రాంకైటిస్, క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ వంటి సమస్యలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంటుంది. ఆరోగ్యంగా ఉన్నవారిలోనూ శ్వాస సంబంధిత ఇబ్బందులు తలెత్తుతాయి.

# పిఆర్సి అమలు చేసి మూడు డిఏలను వెంటనే విడుదల చేయాలి

### పిఆర్ టియు తెలంగాణ జిల్లా గౌరవ అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : పిఆర్సి కమిషన్ గడువు పెంపు దిశగా ప్రభుత్వం యోచిస్తుందనే సమాచారంతో తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు ఆందోళన చెందుతున్నారని పిఆర్సి అమలు చేసి మూడు డిఏలను వెంటనే విడుదల చేయాలని పిఆర్ టియు తెలంగాణ జిల్లా గౌరవ అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి అన్నారు. ఇప్పటికే పిఆర్సి మంజూరు గడువు 39 నెలల ఆలస్యం అయిందని ఇంకా ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక,పెన్షనర్ల సహనాన్ని పరీక్షించొద్దని వెంటనే పిఆర్సి నివేదిక తెప్పించుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఐదు డిఏలు చెల్లించాల్సిన చోట కేవలం రెండు డిఏలు (ఒకటి 33 వాయిదాలు,రెండవది 27 వాయి ద్యాలతో) మంజూరు చేసి ఉద్యోగులు, పెన్షనర్లకు సంతోషపరిచినట్లు స్వీయ సంతృప్తి చెందుతున్నారని, అది కేవలం వారి భ్రమ మాత్రమేనన్నారు. రెండు డిఏలతో ఉద్యోగులు పెన్షనర్లు ఎవరు కూడా సంతోషంగా లేరని, వాస్తవానికి ఉద్యోగులు, పెన్షనర్లు అందరూ కూడా పిఆర్సి కొరకు ఎదురుచూస్తున్నార న్నారు. ప్రభుత్వం రాబోయే గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్గిరి మున్సిపల్ ఎన్నికలు, ఖైరతాబాద్ శాసనసభ మధ్యంతర ఎన్నికలు మార్చిలో జరిగే




రెండు గ్రాడ్యుయేట్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయన్నా రు. కావున తక్షణమే పిఆర్సి నివేదికను తెప్పించుకొని ప్రభుత్వం ఎన్నికలలోపే ఎన్నికల కోడ్ రాకముందే పిఆర్సి అమలు చేయాలని,మూడు డి ఏ లు విడుదల చేయాలని పి ఆర్ టి యు తెలంగాణ పక్షాన జిల్లా గౌరవ అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి డిమాండ్ చేశారు.

# బార్‌లో తుపాకీతో యువకుడి బెదిరింపుల కలకలం

హైదరాబాద్, బతుకమ్మ :హైదరాబాద్ సోమాజిగూడలోని హెడ్ క్వార్టర్స్ బార్ అండ్ రెస్టారెంట్‌లో తుపాకీతో ఓ వ్యక్తి హల్‌చల్ చేసిన ఘటన కలకలం రేపింది. అక్టోబర్ 24 అర్ధరాత్రి 12:30 గంటల సమయంలో రెండో అంతస్తులో కస్టమర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో బార్ సిబ్బంది జోక్యం చేసుకుని ఇరువర్గాలను బయటకు పంపించారు. అనంతరం వారిలో ఒకరు సెల్లార్‌లో పార్క్ చేసిన తన మహీంద్రా థార్ వాహనం వద్దకు వెళ్లి రివాల్వర్ తీసుకుని తిరిగి రెస్టారెంట్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో బౌన్సర్ గణేష్ అతడిని అడ్డుకుని సెల్లార్ వైపు తీసుకెళ్లారు. అయితే రాత్రి 12:40 గంటల సమయంలో అతడు మళ్లీ సెల్లార్ లోకి వెళ్లి కస్టమర్లు, బౌన్సర్లపై రివాల్వర్ చూపిస్తూ బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. బిల్లు రూపంలో చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వకపోతే కాల్చి చంపుతానని హెచ్చరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో అక్కడున్న కస్టమర్లు, సిబ్బంది భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని



అదుపులోకి తీసుకున్నారు. అతడిని హైదరాబాద్‌లోని ఓవైసీ కాలనీ, అచిరెడ్డినగర్‌కు చెందిన మహమ్మద్ షానవాజ్ (24)గా గుర్తించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అతడి వద్ద నుంచి రివాల్వర్‌ను స్వాధీనం చేసుకుని, మహీంద్రా థార్ వాహనంతో సహా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని బార్ బౌన్సర్ బచ్చు, బంటీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తుపాకీతో బెదిరింపులకు పాల్పడిన ఘటనపై పోలీసులు తదుపరి చర్యలు చేపట్టాల్సి ఉంది.

# ప్లాస్టిక్ నివారణనే లక్ష్యం...



రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండలం చిక్కడపల్లి గ్రామంలో ప్లాస్టిక్ నివారిణనే లక్ష్యంగా ఆదివారం స్టీల్ ప్లేట్లను ప్రారంభించారు. శ్రీ సార్వజనిక దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు రమేష్, కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ ఇస్తారు వాడటానికి బదులు స్టీల్ ప్లేట్లను ను వాడడం సంతోషంగా శుభపరిణామంగా ఉందని అన్నారు. ప్లాస్టిక్ నివారణ లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే గ్రామంలో ప్రతి ఒక్కరు తమ తమ శుభ కార్యములలో ఈ స్టీల్ ప్లేట్లను వాడాలని సూచించారు. ఉద్యమంలా కొనసాగే లక్ష్యం నెరవేరాలంటే గ్రామస్తులు అందరూ సహకరించాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మచ్కూరి రమేష్, వీడీసీ అధ్యక్షుడు కుర్మ రాజు, సార్వజనిక దేవి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు యువతీ యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డిఎస్పీ...

రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ గ్రామానికి చెందిన శ్రీధర్ గౌడ్ తండ్రి అంగాల భూమాగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా ఆదివారం శ్రీధర్ గౌడ్ కుటుంబాన్ని మంచిర్యాల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఇప్పుడు జడ్జి కొడుకుపై కేసు పెడతారా..? జడ్జిపై పెడతారా?

### హిట్ అండ్ రన్ యాక్సిడెంట్ కేసులో వ్యక్తి మృతి




వెబ్ డెస్క్, బతుకమ్మ : మైనర్ పిల్లలు వాహనాలు డ్రైవ్ చేస్తే ఫైన్ వేస్తారు, జడ్జీలు శిక్ష కూడా విధిస్తారు..వాళ్ళ తల్లి దండ్రులను బాధ్యులు చేస్తామని చెబుతారు. అయితే అసలు జడ్జి మైనర్ కొడుకే కారు డ్రైవ్ చేస్తూ ఓ బైక్ ని ఢీకొట్టేసి వ్యక్తి చావుకు కారణమయ్యాడు. ఇది జరిగింది కొచ్చిన్ లో. 54 ఏళ్ల బాలకృష్ణన్ అనే వ్యక్తి తన బైక్ మీద పోతుంటే అడిషనల్ సెషన్స్ జడ్జి మైనర్ కొడుకు కారు తోలుతూ టు వీలర్ ని కొట్టేసి ప్రమాదానికి గురి చేసి అతడి మరణానికి కారణం అయ్యాడు. ఈ సంఘటన చరణనల్లూరు ప్రాంతంలో జరిగింది. తెల్లవారుజామున రెండు నుంచి మూడు గంటల లోపు జరిగిన ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు కూడా బుక్ చేశారు. ఈ కారు కూడా జడ్జి ఫ్రాన్సిస్ పేరు మీదనే ఉందట. ఏం జరుగుతుందో చూడాలి? పోలీసులు సాధారణంగా మైనర్ కారు డ్రైవ్ చేసినా, బైక్ డ్రైవ్ చేసినా, వాళ్ళ తల్లిదండ్రులను పిలిపిస్తామని వాళ్ళని శిక్షిస్తామని చెప్తుంటారు. ఇప్పుడు ఏం చేస్తారో చూడాలి..

# పదోన్నతితో కొత్త బాధ్యతలు..

### ప్రజాసేవలో రెట్టింపు ఉత్సాహం




కామారెడ్డి, బతుకమ్మ:కామారెడ్డి జిల్లాలో కానిస్టేబుల్ నుంచి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన ఏడుగురు పోలీసు సిబ్బంది జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపి, పదోన్నతి అనేది హోదా పెరగడమే కాకుండా బాధ్యతను పెంచే గుర్తింపు అని పేర్కొన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో ప్రజలకు సేవలందిస్తూ పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాలి అని సూచించారు. పదోన్నతి పొందిన సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.




### మన్ కీ బాత్ ప్రజలకు ప్రధానమంత్రికి మధ్య

# ఒక ఆత్మీయ వారధిగా నిలిచింది

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : పుష్కర కాలంగా నిరంతరాయంగా కొనసాగుతున్న మన్ కీ బాత్ ప్రజలకు, ప్రధానమంత్రి నరేంద్రమోడికి మధ్య ఒక ఆత్మీయ వారధిగా నిలిచిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం దేశ ప్రధాని నరేంద్రమోదీ మన్ కీ బాత్ 139వ ఎపిసోడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ప్రజలకు కృషి, సేవా స్ఫూర్తి, ఆవిష్కరణలు,దేశీయ ప్రతిభను దేశవ్యాప్తంగా పరిచయం చేయడం కార్యక్రమ ప్రత్యేకత అని తెలిపారు. ఈ ఎపిసోడ్ లో పంజాబ్‌లోని మాల్వా ప్రాంతంలో సహజ పత్తి సాగును ప్రోత్సహిస్తున్న నవ్–త్రింజన్, కార్యక్రమాన్ని ప్రధాని ప్రశంసించడం విశేషమని పేర్కొన్నారు. సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులను పునరుద్ధరించడంతో పాటు, చేనేత నైపుణ్యాలను భావితరాలకు అందించడం, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి అంశాలు ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తిని ప్రతిబింబిస్తున్నాయని వివరించారు. అలాగే ఉత్తరాఖండ్‌లోని హేవల్ నదిని పునరుజ్జీవింప జేయడానికి స్థానిక ప్రజలు, అధికారులు కలిసి చేపట్టిన వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, మొక్కల పెంపకం కార్యక్రమాలను ప్రధాని ప్రస్తావించడం పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో తెలియజేస్తోం దన్నారు.రాబోయే దీపావళి పండుగ సందర్భంగా స్థానిక కళాకారులు, చేతివృత్తుల వారు,చిన్న వ్యాపారులు తయారు చేసిన స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధాని ఇచ్చిన పిలుపు ప్రతి భారతీయుడు ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన్ కీ బాత్ కేవలం రేడియో కార్యక్రమం మాత్రమే కాదని, దేశంలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతిభను గుర్తించి, సమాజానికి సేవ చేస్తున్న వ్యక్తులను కోట్లాది మందికి పరిచయం చేసే గొప్ప వేదిక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఎర్రం సుధీర్, నాయకులు పవన్ ముందడ, మారావార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.